## ఉద్యోగుల బదిలీల గడువు 31కి పొడిగింపు

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగుల సాధారణ బదిలీల గడువును ప్రభుత్వం మరో 10 రోజులు పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 20లోగా బదిలీలను ముగించాలని ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ, వివిధ కారణాలతో ఆయా శాఖల్లో బదిలీల ప్రక్రియ పూర్తి కాలేదు. దీంతో ఆయా శాఖల విజ్ఞప్తి మేరకు గడువు పొడిగించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నెల 31 వరకు బదిలీలను పూర్తిచేయాలని ఆదేశించారు.

## 25న క్యాబినెట్ సమావేశం

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 25న నిర్వహిస్తున్నట్టు శనివారం సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 9 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశం జరుగనున్నది. ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్‌ను క్యాబినెట్ ఆమోదించనున్నది.

## తార్నాక 'ఆర్టీసీ'లో సీటీస్కాన్ సేవలు

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ): తార్నాకలోని ఆర్టీసీ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన సీటీ స్కాన్, ఎమ్మారై పరీక్షాకేంద్రాలతోపాటు ఫిజియోథెరపీ యూనిట్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఫార్మసీని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ప్రారంభించారు. తొలుత దవాఖాన ప్రాంగణంలో మంత్రి మొక్కను నాటారు. కార్యక్రమంలో టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగిస్తాం: టీఎస్‌హెచ్‌ఏ

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ) : ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్, ఆరోగ్య భద్రత కార్డులపై నగదు రహిత సేవలను కొనసాగిస్తామని తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఎస్‌హెచ్‌ఏ) తెలిపింది. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో శనివారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని గతంలో హెచ్చరించిన నేపథ్యంలో.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వారితో చర్చలు జరిపారు. ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ద్వారా చెల్లించాల్సిన బకాయిలపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి త్వరలోనే విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. నెలవారీగా చెల్లింపులు జరిగేలా చూస్తామని చెప్పారు. దీంతో టీఎస్‌హెచ్‌ఏ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నది.

## ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు

- కార్మిక శాఖ పోస్టులపై టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ) : కార్మిక శాఖలో పోస్టుల భర్తీ కోసం ఆ శాఖతోపాటు టీజీపీఎస్సీ చేపట్టే నియామకాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు అమలుచేసే అంశాన్ని పరిశీలించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. థర్డ్ జెండర్ క్యాటగిరీకి రిజర్వేషన్లు కల్పించని రాష్ట్ర సబార్డినేట్ నిబంధనలను సవాలు చేస్తూ బీ ఏడుకొండలు అనే ట్రాన్స్‌జెండర్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ రాజేశ్వరరావు ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. టీజీపీఎస్సీ, కార్మికశాఖ నియామకాల్లో థర్డ్ జెండర్లకు రిజర్వేషన్ కల్పించకపోవడాన్ని చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. దీంతో ఉద్యోగ నోటిఫికేషన్లలో కుల రిజర్వేషన్లతో సంబంధంలేకుండా ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్ కింద పిటిషనర్ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోకి తీసుకునే అంశంపై కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.

## మాజీ ఎమ్మెల్యే కారు ఢీకొని మహిళ మృతి

మడికొండ, జూలై 20 : మాజీ ఎమ్మెల్యే కారు ఢీకొని మహిళ మృతిచెందిన ఘటన హనుమకొండ జిల్లా మడికొండలో శనివారం రాత్రి జరిగింది. మడికొండ సీఐ ప్రతాప్ కథనం ప్రకారం.. మడికొండకు చెందిన కనుకుంట్ల స్వప్న(40)ఆర్‌ఎన్‌ఆర్ గార్డెన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా హనుమకొండ వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వాహనం ఢీకొన్నది. ప్రమాదంలో స్వప్న అక్కడికక్కడే మృతి చెందింది. కాగా వాహనాన్ని రాజయ్య డ్రైవర్ నడుపుతున్నాడు. సీఐ ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం దవాఖానకు తరలించారు.

# కమ్మవారి నైపుణ్యాలను ప్రోత్సహిస్తాం

- కమ్మవారు అమ్మలా ఆకలి చూస్తారు
- రాజకీయాల్లో బ్రాండ్ క్రియేటర్ ఎన్టీఆర్
- పన్ను కట్టే వారికి నిరసన తెలిపే హక్కు
- కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సభలో రేవంత్




హెచ్‌ఐసీసీలో కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలో రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ): కమ్మవారిలో నైపుణ్యాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కమ్మవారంటేనే అమ్మలాంటి వారని, అమ్మ వలె ఆకలి చూస్తారని అన్నారు. నేలను నమ్ముకొని కష్టపడి పని చేసేవారు కమ్మవారని కొనియాడారు. హెచ్‌ఐసీసీలో శనివారం నిర్వహించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారని, సారవంతమైన భూములున్నచోట కమ్మవారంటారని వ్యాఖ్యానించారు. కమ్మ సామాజికవర్గంతో తనకు ప్రత్యేకమైన సంబంధం ఉన్నదని అన్నారు. తాను ఎక్కడున్నా.. వాళ్లు ఎంతగానో అభిమానిస్తారని చెప్పారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన ఎన్టీఆర్.. రాజకీయాల్లో బ్రాండ్ క్రియేట్ చేశారని, ఎంతో మందికి రాజకీయ జీవితాన్ని ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరిపై వివక్ష ఉండదని, అది తమ ప్రభుత్వ విధానం కాదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ఒక హక్కు అని, పన్నులు కట్టే ప్రాంతంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. వివాదంలో ఉన్న ఐదెకరాల కమ్మ సంఘం భూ సమస్యను పరిష్కరిస్తామని, భవన నిర్మాణానికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చడంలో భాగస్వామ్యం కావాలని కమ్మ వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కుసుమ కుమార్ ఇతర కమ్మ నాయకులు పాల్గొన్నారు.

## నీటిపారుదలశాఖలో బదిలీలకు బ్రేక్

హైదరాబాద్, జూలై20 (నమస్తే తెలంగాణ): సాధారణ బదిలీలపై ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 80 నుంచి ఇరిగేషన్‌శాఖకు మినహాయిస్తూ సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒకే స్టేషన్‌లో నాలుగేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న అన్ని ప్రభుత్వశాఖల్లోని అధికారులను ఈ నెల 20లోగా బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో 80ను జారీ చేసిన విషయం తెలిసిందే. తగినంత మంది ఇంజినీర్లు అందుబాటులో లేకపోవడం, వర్షాకాలం సీజన్ నేపథ్యంలో ఇరిగేషన్‌శాఖలో అన్ని క్యాడర్లకు సంబంధించి బదిలీలను జీవో 80 నుంచి మినహాయిస్తున్నట్టు వెల్లడించింది.

## కేఎల్‌ఐ ఆయకట్టుకు నీళ్లు వదలాలి

- ఫోన్‌లో ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను కోరిన మాజీ మంత్రి



ఇంజినీర్ ఇన్ చీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి, జూలై 20 : ఒక్క రోజు ఆలస్యమైనా టీఎంసీ నీళ్లు నష్టపోతామని, వెంటనే కేఎల్‌ఐ పంపుల ద్వారా ఆయకట్టుకు నీళ్లు వదిలేలా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్‌ను కోరారు. శనివారం ఆయన వనపర్తిలోని తన నివాసం నుంచి ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు ఫోన్ చేసి కేఎల్‌ఐ పంపులను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో కృష్ణమ్మకు వరద ప్రారంభమైన వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులను అప్రమత్తం చేసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ఎత్తిపోతల పథకాలకు పంపింగ్ ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. అందుకే రిజర్వాయర్ల నుంచి రైతులకు రెండు పంటలకు పుష్కలంగా నీరు అందేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కృష్ణమ్మ తరలివస్తున్నందున వెంటనే పంపులను ప్రారంభించి సాగుకు నీటిని విడుదల చేయాలని కోరారు. అలాగే పాలమూరు ప్రాజెక్టు పరిధిలోని నార్లాపూర్ రిజర్వాయర్‌ను కూడా నింపాలని సూచించారు. దీనికి ఇంజినీర్ ఇన్ చీఫ్ సానుకూలంగా స్పందించినట్టు నిరంజన్‌రెడ్డి తెలిపారు.

# 50 వేల కోట్లు.. 71 వేల కోట్లు.. 1.5 లక్షల కోట్లు!

### మూసీ సుందరీకరణపై మూడు నెలల్లో పెరిగిన అంచనాలు

*హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 20(నమస్తే తెలంగాణ): మూసీ ప్రక్షాళన అంచనా వ్యయం కేవలం మూడు నెలల్లోనే రూ.50వేల కోట్ల నుంచి రూ. లక్షన్నర కోట్లకు పెరిగింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏప్రిల్ 21న కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ తరపున ప్రచారం నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి రూ.50వేల కోట్లతో మూసీని ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 14న ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి విజినరీ లీడర్‌షిప్‌లో రూ.71వేల కోట్లతో మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. శనివారం గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేండ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెట్టి మూసీకి ఊపిరిపోస్తామని అన్నారు. అంటే కేవలం మూడు నెలల్లోనే రూ.50వేల కోట్ల నుంచి రూ.లక్షన్నర కోట్లకు వ్యయం పెరిగినట్టు అర్థమవుతున్నది.*

# అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్

- ఇకపై ప్రతి మార్చిలోగా అన్ని శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలు తెప్పించుకుంటాం
- జూన్ 2లోగా నోటిఫికేషన్.. డిసెంబర్ 9లోగా నియామకాల ప్రక్రియను పూర్తి చేస్తాం
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి


హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ): ఈ నెల 23 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్‌ను ప్రవేశపెడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక నుంచి ప్రతిఏటా మార్చిలోగా అన్ని శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలు తెప్పించుకుంటామని తెలిపారు. జూన్ 2వ తేదీలోగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్ 9వ తేదీలోగా నియామకాల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్సార్)లో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థుల్లో అర్హులకు లక్ష చొప్పున ఆర్థికసహాయం అందించే 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం' ప్రారంభోత్సవంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఉద్యోగాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన చెప్పారు. సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో విజయం సాధించినవారికి మెయిన్స్ కోచింగ్ స్టడీ మెటీరియల్, హాస్టల్ ఖర్చుల కోసం రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. ప్రతిఏటా రాష్ట్రం నుంచి సివిల్స్‌కు 50 వేల మంది దరఖాస్తు చేసుకుంటున్నారని, వీరిలో సుమారు 250-300 మంది మెయిన్స్‌కు అర్హత సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2023లో రాష్ట్రం నుంచి సివిల్స్‌కు ఎంపికైన 35 మందిని, ఐఎఫ్‌ఎస్‌కు ఎంపికైన ఆరుగురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ ఎన్ బలరాం, ఎంపీలు రామసహాయం రఘురామ్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కోరెం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు, కే ప్రేమసాగర్‌రావు, మక్కన్ సింగ్‌రాజ్ ఠాకూర్, మట్టా రాగమయి, కనీస వేతనాల కమిషన్ చైర్మన్ జనక్‌ప్రసాద్, ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సీఎంవో సెక్రటరీ మాణిక్‌రాజ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


**CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)**
(Department of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
IDA, Phase-II, Cherlapally, Hyderabad – 500 051
Ph: 040 – 27263750 / 27264040 Email: hyderabad@cipet.gov.in Website : cipet.gov.in

AICTE Approved Courses | **SPOT ADMISSIONS 2024** | EXCELLENT PLACEMENT TRACK RECORD

| S.No. | Name of Course | Course Duration | Entry Qualification |
|---|---|---|---|
| 1 | Diploma in Plastics Mould Technology (DPMT) | 3 Years | 10th Std. (Tenth Supplementary Passed Candidates can also apply) |
| 2 | Diploma in Plastics Technology (DPT) | 3 Years | 10th Std. (Tenth Supplementary Passed Candidates can also apply) |
| 3 | Post Graduate Diploma in Plastics Processing &Testing (PGD-PPT) | 2 Years | 3 Years Degree in Science |
| 4 | Post Diploma in Plastics Mould Design with CAD / CAM (PD-PMD with CAD/CAM) | 1 1/2 Years | Diploma in Mechanical / Plastics / Polymer / Tool / Tool & Die Making / Production / Mechatronics / Automobile / Petrochemicals / Industrial / Instrumentation Engineering / Technology or DPMT / DPT or Equivalent |

*Candidates appearing for the entry qualification examination are also eligible to apply for all the above courses
*Candidates who have passed Intermediate / ITI can join in Diploma 2nd year (Lateral Entry) directly
No Age Bar I Separate Hostel Accommodation for Boys & Girls
**VERY FEW SEATS AVAILABLE**
ADMISSIONS WILL BE TAKEN AS PER THE GUIDELINES OF CIPET
Further Details Please contact
8093140230, 9618677011, 8374064444,

బడంగ్‌పేట సమావేశంలో స్టేజీ పైనే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఇన్‌సెట్‌లో పుష్ప

## శ్రీధర్‌బాబుకు 'కరెంటు బిల్లు' షాక్

- 200 యూనిట్ల బిల్లు మాఫీ అయ్యిందా అని అడిగిన మంత్రి
- కాలేదని ముక్తకంఠంతో మహిళల వెల్లడి.. ఉలిక్కిపడ్డ అమాత్యుడు
- జవాబుదారీతనం ఏదని అధికారుల తీరుపై శ్రీధర్‌బాబు ఆగ్రహం

బడంగ్‌పేట, జూలై 20: ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు 'కరెంటు బిల్లు' షాక్ తగిలింది. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. సమావేశంలో మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు మాఫీ అయ్యిందా? అని మహిళలను అడిగారు. ఎక్కడ సార్.. కాలేదు అని ఒక్కసారిగా ముక్తకంఠంతో మహిళలు సమాధానమిచ్చారు. దీంతో ఉలిక్కిపడ్డ మంత్రి.. అధికారులను వివరణ కోరుతూ.. జవాబుదారీతనం లేకపోవటంపై మండిపడ్డారు.

### అధికారులకు మంత్రి చీవాట్లు

అధికారుల తీరుపై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేజిపైకి పిలిచి చీవాట్లు పెట్టారు. అడిషనల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి, ఆర్డీవో సూరజ్‌కుమార్, తహసీల్దార్ మాధవిరెడ్డి, ఏసీపీ కాశీరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘుకుమార్ పనితీరుపై మండిపడ్డారు. విద్యుత్తు అధికారులనూ వదల్లేదు.

### కరెంటు పోకుండా కాపలా..

మంత్రి సమావేశానికి విద్యుత్తు అంతరాయం లేకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. దాదాపు 20 మంది కాపలా కాశారు. దీనిపై కొందరు పోలీసుల కన్నా తామే కాపలా కాయాల్సి వస్తుందని వాపోయారు.

**మహిళలతో మంత్రి శ్రీధర్‌బాబు సంభాషణ ఇలా..**

- *మంత్రి:* మీకు 200 యూనిట్ల కరెంటు బిల్లు మాఫీ అయ్యిందా? *మహిళలు:* ఎక్కడైంది సారు? కాలేదు.
- *మంత్రి:* ఎందుకు కాలేదు? *మహిళలు:* ఏమో సారు తెల్వదు.
- *మంత్రి:* నీ పేరు ఏంటమ్మా? *మహిళ:* పుష్ప సారు. నెల కిందట దరఖాస్తు ఇచ్చిన. మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా ఎవరూ సమాధానం చెప్తలేరు.
- *మంత్రి:* కమిషనర్ ఎక్కడ? పుష్పకు ఎందుకు కరెంటు బిల్లు మాఫీ చేయటం లేదు? *కమిషనర్:* ఏమో సర్
- *మంత్రి:* ఆమె దరఖాస్తు ఎక్కడ ఉన్నది? ఇప్పటి వరకు ఎన్ని వచ్చాయి? వాటిని పరిశీలిస్తున్నారా? *కమిషనర్:* దరఖాస్తులు పరిశీలిస్తాను సర్

## ప్రతి ఇంటికి ఉచిత కరెంట్ ఇస్తున్నం

- 500కే గ్యాస్ సిలిండల్ ఇస్తున్నం.. 6 గ్యారెంటీలు అమలు చేస్తున్నం
- స్వచ్ఛందంగానే కాంగ్రెస్‌లోకి వలసలు: ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ) : రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రతి ఇంటికి 200 యూనిట్ల దాకా ఉచిత కరెంటు ఇస్తున్నారని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని, ఆరు గ్యారెంటీలను అద్భుతంగా అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధిని చూసే కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం సచివాలయం మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ పాలన చూసే ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ నాయకులు స్పీకర్‌కు వినతి పత్రాలు ఇచ్చి రాజకీయం చేస్తున్నారని, కాంగ్రెస్‌లోకి వచ్చే బీఆర్‌ఎస్ నాయకులంతా స్వచ్ఛందంగానే వస్తున్నారని తెలిపారు. వారి నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకునేందుకు పార్టీ మారుతున్నారని చెప్పారు.


**కళ్యాణమస్తు**
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

**శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో**



రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

| వధువు కావలెను | వరుడు కావలెను |
|---|---|
| ★రెడ్డి:32 Yrs, 5'9", M.Tech (IIT) MS & Ph.D., USA, SWE, USA, 180K P/A, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★రెడ్డి:29 Yrs, 5'5", B.Tech, MS, Software, USA, 150K P/A, H1-B గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★రెడ్డి:31 Yrs, 5'11", B.Tech, Sr. Software, Hyd, 2 Lakhs P/M గల వరుడికి వధువు కావలెను. 9030315599 | ★రెడ్డి:28 Yrs, 5'4", BE, MBA (IIM), Manager, 32 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★కాపు:29 Yrs, 6 Ft, B.Tech., MS, Software, USA, 160K P/A, H1-B గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★కాపు:26 Yrs, 5'3", M.Tech (IIT), Software, 13 Lakhs P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★మున్నూరుకాపు: 29 Yrs, 5'8", M.Tech (IIT), Software, Hyd, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★కమ్మ:30 Yrs, 5'5", MBBS, MD, Doctor, 2 Lakhs P/M గల వధువుకి తగిన MD Doctor వరుడు కావలెను. 9010051444 |
| ★పద్మశాలి: 32 Yrs, 5'8", B.Tech, Sr. Desing Engineer, Hyd, 14 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★మున్నూరుకాపు:28 Yrs, 5'5", M.Tech, Sr. Software, 18 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★ముదిరాజ్:30 Yrs, 5'11", B.Tech, Associate Manager, 2 Lakhs P/M గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★పద్మశాలి: 30 Yrs, 5'2", MBBS, MD, Doctor గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★గౌడ్స్: 28 Yrs, 5'9" B.Tech, MS, Software, USA, 110K P/A, H1-B, 15 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★ముదిరాజ్: 29 Yrs, 5'2", M.Tech (IIT), Central Govt. Job, 14 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★గంగపుత్ర: 30 Yrs, 5'7", CA, Asst. Manager, 15 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★ గౌడ్స్: 26 Yrs, 5'6", B.Tech., MS, USA, Software, 100K P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★మాల: 32 Yrs, 5'7", M.Tech (IIIT), Central Govt. Emp. 1 Lack P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★మాల:32 Yrs, 5'1", B.Tech, MS, Software, USA, 110K P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★మాదిగ: 33 Yrs, 6 Ft, B.Tech, Software, Hyd, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★మాదిగ: 27 Yrs, 5'4", M.Tech, Software, Hyd, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857



